శ్రీనాథుని సమకాలీకుడు - పోతన

1. పోతన కాలం ?

జ. క్రీ.శ. 1420 – 1480

2. పోతన జన్మస్థలం ?

జ. వరంగల్ జిల్లా 'బమ్మెర' గ్రామం

3. ఇటీవల ఏ కవి జన్మస్థలం వివాదాస్పదంగా మారింది?

జ. పోతన

4. పోతన జన్మస్థలం ఒంటిమిట్ట గ్రామంగా పేర్కొన్నదెవరు?

జ. వావికొలను సుబ్బారావు

5. పోతన బిరుదు ?

జ. సహజ పండితుడు

6. పోతన తల్లిదండ్రులు?

జ. అక్కమాంబ, కేసన

7. ఇవటూరి సోమారాధ్యుడు ఎవరి గురువు?

జ. పోతన

8. పోతన బాల్యరచన ?

జ. వీరభద్ర విజయం

9. 'వీరభద్ర విజయం'లోని ఆశ్వాసాలు?

జ. 4

10. 'వీరభద్ర విజయం'ను పోతన ఎవరి ఆదేశానుసారం రాశాడు?

జ. పోతన గురువు(ఇవటూరి సోమారాధ్యుడు)

11. పోతన రచించిన రెండో కృతి ?

జ. భోగినీ దండకం

12. సర్వజ్ఞ సింగభూపాలుని కోరిక మేరకు పోతన రచించిన గ్రంధం ?

జ. భోగినీ దండకం

13. సర్వజ్ఞ సింగభూపాలుడు ఏ ప్రాంతానికి ప్రభువు?

జ. రాచకొండ

14. తెలుగు తొలి దండక కావ్యం ?

జ. భోగినీ దండకం

15. 'భోగినీ దండకం'ను 1893లో అచ్చు వేయించిందెవరు?

జ. శ్రీపూండ్ల రామకృష్ణయ్య పంతులు

16. భోగినీ దండకం పోతన రచన కాదని గట్టిగా వాదించిందెవరు?

జ. చాగంటి శేషయ్య

17. పోతన రచించాడని చెప్పే శతకం?

జ. నారాయణ శతకం

18. తెలుగులో భాగవతాన్ని రచించింది?

జ. పోతన

19. ఆంధ్రమహాభాగవతానికి మూలం ?

జ. వ్యాస భాగవతం

20. ఆంధ్ర మహాభాగవతంలో మొత్తం ఎన్ని స్కందాలున్నాయి?

జ. 12

21. ఎన్ని స్కందాలు భాగవతంలో పోతన రచించాడు?

జ. 8

22. భాగవతంలో పంచమ స్కంధాన్ని ఎవరు రచించారు?

జ. గంగయ

23. భాగవతంలో షష్టమ స్కంధాన్ని ఎవరు రచించారు?

జ. ఏల్చూరి సింగన

24. భాగవతంలో 11,12 స్కంధాలను రచించిన కవి ?

జ. వెలిగందల నారయ

25. భాగవత పరమ లక్ష్యం?

జ. కృష్ణావతార కథలు

26. పోతన భాగవతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. శ్రీ రామచంద్రునికి

27. 'విబుధ జనుల వలన విన్నంత కన్నంత...' పోతన చేసిన రచన?

జ. భాగవతం

28. 'కొందరకు తెనుగు గుణమగు కొందరకు సంస్కృతంబు గుణమగు....'అని ఎవరు చెప్పారు?

జ. పోతన

29. భాగవతానికి మరో పేరు?

జ. విష్ణు భాగవతం

30. 'శ్రీ కైవల్యపదంబు చేరుటకునై చింతించెదన్....'అని భాగవత రచనకు శ్రీకారం చుట్టిందెవరు?

జ. పోతన

31. భాగవతంలోని ప్రధాన రసం ?

జ. భక్తి

32. 'నవవిధ భక్తి మార్గాలు' ప్రస్తావించిన గ్రంధం ?

జ. భాగవతం

33. 'లలిత స్కంధము కృష్ణములకు, శుకాలాపాభిరామంబు' అని పోతన ఏ గ్రంధంలో చెప్పాడు?

జ. భాగవతంలో

34. 'గజేంద్ర మోక్షం' ఏ గ్రంధంలోనిది?

జ. ఆంధ్ర మహాభాగవతం

35. 'కలడు కలండనేవాడు కలడో లేడో' అని భాగవతంలో సందేహించిన పాత్ర?

జ. గజేంద్రుడు

36. 'ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపల....' ఎందులోనిది?

జ. గజేంద్రమోక్షం

37. 'ఓ కమలాక్ష యో వరద ప్రతిపక్ష విపక్ష దూర.....' ఎందులోనిది?

జ. గజేంద్రమోక్షం

38. 'రంతిదేవుని వృత్తాంతం' ఉన్న గ్రంధం ?

జ. ఆంధ్ర మహాభాగవతం

39. 'అన్నము లేదు కొన్ని మధురంబులున్నవి....'అన్న భాగవత పాత్ర ?

జ. రంతిదేవుడు

40. 'కారే రాజులు రాజ్యముల్ గలుగవే...' ఎందులోనిది?

జ. వామనావతార ఘట్టం

41. 'ఇంతింతై వటుడింతై మరియు తానింతై' భాగవతంలో ఏ కథలోనిది?

జ. వామన చరిత్ర

42. 'నల్లనివాడు పద్మనయనంబులవాడు...'ఇది భాగవతంలోని ఏ స్కంధంలోనిది?

జ. దశమ స్కంధం

43. 'ధ్రువోపాఖ్యానం' భాగవతంలోని ఏ స్కంధంలో ఉంది?

జ. చతుర్థ స్కంధం

44. 'అంబరీషోపాఖ్యానం' ఉన్న గ్రంధం?

జ. ఆంధ్ర మహాభాగవతం

45. 'శ్రీకృష్ణ లీలలు' భాగవతంలో ఏ స్కంధంలో ఉన్నాయి?

జ. దశమ స్కంధం

46. 'హాలికులైననేమి సత్కవుల్..' అన్న కవి ?

జ. పోతన